క్లుప్తంగా

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా శుభాకాంక్షలు తెలిపారు. ఏ వన్ కన్వెన్షన్ హాలుకు ఆదివారం విచ్చేసిన సీఎం జగన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని ముస్లిం సంప్రదాయం ప్రకారం సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

మొక్కుల చెల్లింపు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం దుర్గగుడి ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద పార్టీ నాయకులు మొక్కులు చెల్లించారు. దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యులు గురుమహంతు మహేష్, శ్రీ కాళహస్తి పాలక మండలి సభ్యులు కేసరి చిన్న సుబ్బారెడ్డి, పార్టీ నేతలు కలవకొల్లు దుర్గారావు అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్యాస్ ధరలను తగ్గించాలి

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగర ఆటోకార్మికులు పండిట్ నెహ్రూ బస్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఒక పక్క పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ఆటో రంగం కుదేలవుతుంటే మరొపక్క సీఎన్‌జీ గ్యాస్ ధరలను పెంచడం మూలిగే నక్కపై తాటికాయ పడినట్టుగా ప్రభుత్వం తన విధానాలను సాగిస్తోందన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు దోనేపూడి శంకర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్.ఆంజనేయులు, సాంబశివరావు, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వాంబే కాలనీలో రూ.లక్ష చోరీ

పాయకాపురం(విజయవాడరూరల్): వాంబే కాలనీ మెచ బ్లాక్‌కు చెందిన జాన్యవుల విజయలక్ష్మి ఇంట్లో శనివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో రూ.లక్ష నగదు, బంగారపు వస్తువులు దొంగిలించికెళ్లినట్టు నున్న పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు విజయలక్ష్మి శనివారం సాయంత్రం పెళ్లికి వెళుతూ ఇంటికి తలుపులు దగ్గరకు వేసి, బయటగేటు వేసి వెళ్లింది. మరో గంట తర్వాత వచ్చి చూడగా బీరువాలో ఉండాల్సిన రూ.లక్ష, బంగారపు వస్తువులు లేనట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారని పేర్కొంది. పోలీసులు కుసే నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

10 మంది జూదరుల అరెస్ట్

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేకాట, కోడిపందేలు వంటి జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హనుమాన్‌జంక్షన్ ఎస్‌ఐ వాసా వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బాపులపాడు మండలం కె.సీతారామపురంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న జూద శిబిరంపై ఆదివారం ఎస్‌ఐ వెంకటేశ్వరరావు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 10 మంది జూదరులను అదుపులోకి తీసుకోవటంతో పాటుగా, నాలుగు కోడి పుంజులు, రూ.3500 నగదు స్వాధీనపర్చుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా పెట్టామని చెప్పారు. జూద శిబిరాల నిర్వహణపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

పెనమలూరు: మహిళను వేదిస్తున్న వ్యక్తిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం కానూరు సనత్‌నగర్‌కు చెందిన ఎండీ ఆశ గత కొద్దికాలం క్రితం ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకుంది. అప్పు కొంత చెల్లించగా కొంత బాకీపడింది. అయితే ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగి నీరజ్ తరచుగా ఆశకు ఫోన్ చేసి వేదించటమే కాకుండా అసభ్యంగా మెసేజ్‌లు పెడుతూ ప్రవర్తించ సాగాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.

వరకట్నం వేధింపుల కేసు

పెనమలూరు: వరకట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసుల కథనం ప్రకారం తాడిగడప కాలువ కట్టకు చెందిన జుజ్జవరపు కావ్య రెండేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన అనిల్‌ను కట్నకానుకలు ఇచ్చి వివాహం చేసుకుంది. అనిల్ కారు డ్రైవర్‌గా పని చేస్తాడు. కాగా ఇచ్చిన కట్నం చాలలేదని అదనపు కట్నం తీసుకురమ్మని భర్తతో పాటు ఆడపడుచు మంజు, ఆమె భర్త నాగార్జున, మామ ప్రభాకరరావులు వేధిస్తుండంటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనపై పోలీసులు అత్తింటివారిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేశారు.

సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో వినూత్న పాలన

- ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో వినూత్న పాలన సాగుతోందని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస రావు అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగాని ర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమా ల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను పూర్తిగా అమలు చేస్తున్న ట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను ప్రతి గడపకు తిప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ గతంలో వారాల అబ్బాయి అని, ఇప్పుడు ఆయన మంత్లీ బాయ్‌గా మారిపోయాడన్నారు. పార్టీ స్థాపించి పదేళ్లు కావస్తోందని, చంద్రబాబుకు భజన చేసే పార్టీ అని ఎమ్మెల్యే వెలంపల్లి పేర్కొన్నారు.

అనుబంధ విభాగాల బాధ్యులకు సన్మానం

పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, ఆకుల శ్రీనివాస్ , జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి బుజ్జి, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం కేదారేశ్వరపేటలో ఘనంగా నిర్వహించారు. నాయకులు మాబూ, రంగరావు, మహలక్ష్మీ, బండి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాధరపురంలో..



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం వంగవీటి మోహనరంగా జంక్షన్‌లో 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మైలవరపు సోదరులు కృష్ణ, దుర్గారావు ఆయా డివిజన్ల పార్టీ సీనియర్ నాయకులు పెద్ది రాజారావు, వీరంకి సత్యనారాయణ, దుర్వేసుల హుస్సేన్, వల్లం రవి, డీ రాము, ఉస్మాన్ బేగ్, కె బుజ్జియ్య, గంజా ఏడుకొండలు, పద్మ, మధును సత్కరించారు. చిట్టినగర్ 47వ డివిజన్‌లో కార్పొరేటర్ గోదావరి గంగ–బాబుల ఆధ్వర్యంలో వారి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగియి. మద్దిరాల కమలాకర్, కామశ్ల జోజి, కూరాకుల నాగ, విజయలక్ష్మి, తాండ్ర ఇంద్ర, కుంభ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అల్లం పూర్ణ, యరజర్ల మురళి, హుస్సేన్ షరీఫ్, సలీం ఫర్వేజ్, దూబ తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగన్ పాలన

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచేరీతిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను అందిస్తున్నారని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వించిపేటలోని పంజా సెంటర్‌లో బీసీ సెల్ నేత పైడాడ శ్రీనివాసరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ యునస్ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పైడాడ శ్రీనివాసరావు, నజీర్, జావీద్, యునస్, అమీర్, జిలానీ, నాగూర్, రఫీ పాల్గొన్నారు.

39వ డివిజన్‌లో..


గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విద్యాధరపురంలోని 39వ డివిజన్ సంజయ్ గాంధీ కాలనీలో కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, వెంకన్న, కేసరి చిన్నోడు, రామకృష్ణ, సాయిబాబు, రుద్రశంకర్, డీవీ రెడ్డి, కనపర్తి రమేష్, నాగమణి పాల్గొన్నారు

51వ డివిజన్‌లో..

51వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాతశివాలయం పాలకవర్గ మాజీ సభ్యులు పణుకు ఫణీంద్ర, కొరగంజి భాను, యుగంధర్, బెవర ఉమా, దుర్గారావు పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): 46వ డివిజన్ పరిధిలోని కేటీ రోడ్డులో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



కేదారేశ్వరపేటలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పుణ్యశీల

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబులు విచ్చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు రాయన నరేంద్ర, డివిజన్ అధ్యక్షుడు రజనీ కుమార్, ట్రాక్టర్ రాము, శ్రీనివాస్‌రావు, వెంకట్ పాల్గొన్నారు.

కాపులకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపులకు అండగా ఉందని కాపు జాతీయ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి అన్నారు. జాతీయ కాపు సమాఖ్య కార్యాలయంలో వైఎస్సార్ సీపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి శ్రీహరి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.

55వ డివిజన్‌లో..

వించిపేట(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్ ఆధ్వర్యంలో 55వ డివిజన్ వించిపేటలో జరిగిన వేడుకల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ గెలుపునకు కృషిచేసిన నాయకులను ఈ సందర్భంగా ఆయనసత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ షకీల్, గాలిబ్, సాయి, మహిళా నాయకురాలు రామతులసి పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో..

వైఎస్సార్ సీపీ 50వ డివిజన్ ఇన్‌చార్జి బంకా విజయ ఆధ్వర్యంలో గొల్లపాలెంగట్టు, రాఘవరెడ్డిరోడ్డులో జరిగిన వైఎస్సార్ సీపీఅభిర్వావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బంకా శివ, రఫూఫ్, ఏసుపాదం , ఆలేటి జోజి, ఎస్.మానిక పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ రాంబాబు



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బంకా విజయ



వించిపేటలో నాయకులను సత్కరిస్తున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ గౌస్‌మొహిద్దీన్

బ్యాంక్ సెంటర్ వద్ద..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీపురం 40వ డివిజన్ పరిధిలోని బ్యాంక్ సెంటర్ వద్ద కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 40వ డివిజన్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వీఎం రంగా జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు రత్నకుమారి, మాధురి లావణ్య



47వ డివిజన్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గోదావరి గంగ–బాబు



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న షేక్ ఆసిఫ్



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర



బ్యాంక్ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆంజనేయరెడ్డి

మానసిక శాస్త్ర నిపుణులు కార్టూనిస్ట్‌లు

విజయవాడ కల్చరల్: మానసిక శాస్త్ర నిపుణులు కార్టూనిస్టులని సీనియర్ పాత్రికుడు ఘంటా విజయకుమార్ అన్నారు. మల్లెతీగ సాహిత్యవేదక ఆధ్వర్యంలో ఘంటా ఇందిర స్మారక జాతీయ స్థాయి కార్టూన్ ఫలితాల ప్రకటన కార్యక్రమాన్ని కృష్ణానదీ తీరంలో ఆదివారం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ కార్టూన్లు సామాజిక చైతన్యకలిగించి సామాజిక ప్రయోజనం కలిగించాలని సూచించారు. మల్లెతీగ సాహిత్య పత్రిక సంపాదకులు కలిమిశ్రీ ఉభయ రాష్ట్రాలలోని ప్రముఖ కార్టూనిస్టులు పోటీలో పాల్గొన్నారని తెలిపారు. ఉత్తమ కార్టూనిస్ట్ బొమ్మన్‌కు రూ.10 వేల నగదు బహుమతి సత్కారం, ఐదువందల నగదు బహుమతి పొందిన కార్టూన్ల విజేతలు, వల్లూరి కృష్ణ, ప్రసిద్ధ, హైదరాబాద్, చిదంబరం, ఆదినారాయణ, నాగిశెట్టి, మురళీధర్ విజయవాడ, జెన్నా విశాఖపట్టం, భూపతి కరీంనగర్, గోపాల కృష్ణ పెనుగొండ, డీ శంకర్ కోరుట్ల, ఎన్ శేషయ్య తిరుపతి, పైడి శ్రీనివాస్ వరంగల్, వినోద్ సఖిరేటిపల్లి, కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కే సంపత్, చొప్పా రాఘవేంద్ర ప్రసాద్, కుర్రా సురేష్‌బాబు, ఎజీ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజేతల వివరాలు తెలియజేస్తున్న నిర్వాహకులు విజయకుమార్, రాఘవేంద్రరావు

క్రీడలకు పెద్ద పీట

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసి ప్రోత్సాహిస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలోని 37వ డివిజన్ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న షటిల్ కోర్టును అధునాతన పరికరాలతో రూ.75 లక్షలతో అభివృద్ధి చేశారు. అభివృద్ధి చేసిన నూతన ప్రాంగణాన్ని ఆదివారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీతో కలిసి ప్రారంభించారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ పశ్చిమ ప్రజలు క్రీడలలో రాణించాలని క్రీడా స్థలాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గాంధీజీ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న షటిల్ కోర్టు గతంలో కంటే మంచింగా అభివృద్ధి చేశామన్నారు. స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసి సహకరించిన ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి కేక్ కట్ చేశారు. చాబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విద్యాధరరావు, నాయకులు మనోజ్‌కొఠారి, జిలానీ పాల్గొన్నారు.



శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాయకాపురం(విజయవాడరూరల్): ఫ్యాన్‌కు ఉరేసుకుని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చందా మహాలక్ష్మి(21) శనివారం రాత్రి మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు ప్రగతినగర్‌కు చెందిన ఫిర్యాది పొట్నూరి రాజా కుమార్తెకు మంగళగిరికి చెందిన చందా వినోద్ కుమార్‌కు మూడున్నర సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మహాలక్ష్మి రెండో బిడ్డను ప్రసవించి ఐదు నెలలుగా ప్రగతి నగర్లోని పుట్టింటి వద్ద ఉంటోంది. వినోద్‌కుమార్ తన కొడుకును రోజూ మంగళగిరి తీసుకెళ్లి, తీసుకొస్తూవుండగా భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ విషయంలో భర్త తన మాటను లెక్క చేయడంలేదని ఈ నెల 10వ తేదీన మహాలక్ష్మి ఇంట్లోనే ఫ్యానుకు చీరతో ఉరేసుకుంది. చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పగా శనివారం రాత్రి ఆమె చనిపోయింది. మృతురాలి తండ్రి రాజా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నార్త్ తహసీల్దారు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శవ పంచనామ చేశారు.

మహిళల విజయాన్ని స్వాగతించాలి

ఏపీ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పుణ్యశీల

విజయవాడ కల్చరల్: మహిళల విజయాన్ని స్వాగతించాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పుణ్యశీల రాజ్‌కుమార్ అన్నారు. డ్రీమ్ ఆడియో ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం కళావేదికమీద ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముగింపు వేడుకలు, మహిళలకు స్వరాంజలి, సప్తస్వరాలు పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పుణ్యశీల మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధిలో మహిళల పాత్ర చిరస్మరణీయమైనదని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను చేస్తోందని వారికోసం చిత్త శుద్ధితో పనిచేస్తునట్లు తెలిపారు. బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పరచూరి విజయలక్ష్మి, జ్యోతిష్యశాస్త్రవేత్త ప్రసూనా రామన్, కొప్పరపు ఉమాబలరాం, వడ్డాది కామేశ్వరి ప్రసంగించారు. చావా నరసింహారావు పర్యవేక్షణలో సుధారాణి, భారతి, విష్ణుప్రియ, రూపాశ్రీ, అమలారాణి, సింధూ తదితరులు పలు చిత్ర గీతాలను ఆలపించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గాయనీమణులను నిర్వాహకులు సత్కరించారు.



మహిళలను సత్కరిస్తున్న పుణ్యశీల, విజయలక్ష్మి, ప్రసూనా రామన్

భగవద్గీతపై అవగాహన కల్పించాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మానసిక వికాసానికి మరింత బాటలు వేసేందుకు కర్తవ్య దీక్షను గుర్తు చేసే భగవద్గీతపై అవగాహన పెంచాలని గోవిందనామ ప్రచార సంఘం అధ్యక్షుడు మధుసూదన స్వామి అన్నారు. బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో భగవద్గీత జ్ఞాన బోధ శిక్షణ తరగతులు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భగవద్గీత ఏ ఒక్క మతానికి చెందిన గ్రంథంగా భావించకూడదన్నారు. కులమతాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలకు మానవ జీవన ధర్మాన్ని బోధిస్తుందన్నారు. జీవితంలో ఎలా నడుచుకోవాలో తెలిపే మార్గదర్శక గ్రంథమని పేర్కొన్నారు. గ్రంథాలయంలో భగవద్గీత శిక్షణ పొందుతున్న చిన్నారులకు బెంగళూరుకు చెందిన గీతా ప్రచారకులు కర్పూరం తిరుపతిరావు, రాహుల్, నివేదితలు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె రమాదేవి, సిబ్బంది పీవీవీ ఫణిబాబు, గోపాలరావు, జి.ఝాన్సీ, దుర్గాంబ, గీతా బోధకురాలు సునీత పాల్గొన్నారు.



గీత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): వివిధ రంగాలలో ప్రతిభ ఉండి గుర్తించి ఉగాది పర్వదినం సందర్భంగా సర్వేజనాఃసుఖినో భవంతు ఆధ్వర్యంలో ఉగాది విశిష్టప్రతిభారత్న పురస్కారంతో సత్కరించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాష్టారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులు వారి ప్రతిభను తెలియజేసే సర్టిఫికెట్లు, వివరాలతో ఈ నెల 20వ తేదీలోపు సంస్థ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఉగాది విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతులమీదుగా పురస్కారంతో సత్కరిస్తామని పేర్కొన్నారు. సమాచారం కోసం 96523 47207లో సంప్రదించాలని ఆయన కోరారు.

75 మందికి కృత్రిమ అవయవాల పంపిణీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం బందరు లాకుల సమీపంలోని స్వాతంత్య్ర సమరయోధుల భవనంలో సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి కాళ్లు చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ కాళ్లు, చేతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని 75 మందికి కృత్రిమ అవయవాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సేవలకు తోడు సుదీక్షణ్ ఫౌండేషన్ లాంటి సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వ్యవస్థాపకురాలు చిగురుపాటి విమల, కోస్టల్ బ్యాంక్ అధికారులు మదన్ మోహన్, రామకృష్ణ, అట్లూరి విజయలక్ష్మి ప్యూర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శాంతి శ్రీ పాల్గొన్నారు.



కృత్రిమ అవయవాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

పేదలకు అన్నదానం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): క్లే లలితా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ రైతుబజార్ వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు క్లే నాగేశ్వరరావు, క్లే సీతామహాలక్ష్మీ పాల్గొని ముందుగా క్లే లలితా విగ్రహానికి నివాళులర్పించారు. ట్రస్ట్ సభ్యులు హరిష్, జస్విన్, దుర్గారావు, మహేష్ పాల్గొన్నారు.